## హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి

జిల్లా కేంద్రంలో ద్విచక్రవాహనదారులకు అవగాహన కల్పిస్తున్న టూ టౌన్ ఎస్సై

కోటగిరి/పొతంగల్/వినాయక్‌నగర్, ఆగస్టు 18: ప్రతి ద్విచక్ర వాహనదారుడూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోటగిరి ఎస్సై సందీప్ అన్నారు. సోమవారం ఆయన కోటగిరి, పొతంగల్ మండల కేంద్రాలతోపాటు పలు గ్రామాల్లో హెల్మెట్ ఉపయోగంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదం జరిగిన ప్పుడు ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉందని తెలి పారు. హెల్మెట్ ధరించని వాహనాదారులకు జరిమానా విధిస్తామ న్నారు. జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్ చౌరస్తా వద్ద రెండో టౌన్ ఎస్సై యాసిర్ అర్బాత్ ద్విచక్రవాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి వాహనదారుడూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సూచించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణంలో ట్రాఫిక్ రూల్స్‌పై సీఐ వెంకటనారాయణ అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరిం చాలని, కారు నడిపేవారు సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ ఎస్సై కోటేశ్వరరావ్, ట్రాఫిక్ ఎస్సై సంజీవ్, ఏఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టాలు దాటుతూ ఒకరి మృతి

వినాయక్‌నగర్, ఆగస్టు 19: జిల్లా కేంద్రంలోని మిర్చికాంపౌండ్ మార్కెట్ యార్డ్ వద్ద జరిగిన రైలు ప్రమాదంలో ఒకరు మృతిచెం దినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో సుమారు 50 నుంచి 55 ఏండ్ల వయస్సు గల వ్యక్తి రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొని అక్కడికక్కడే మరణించినట్లు పేర్కొన్నారు. ఈ ఘట నపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## చికిత్స పొందుతూ వివాహిత ..

కోటగిరి, ఆగస్టు 19: మండల కేంద్రానికి చెందిన చిత్తరి సావిత్రి (30) అనే వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. ఎరాజ్‌పల్లికి చెందిన సావిత్రికి కోటగిరికి చెందిన చిత్తరి రాజుతో వివాహమైంది. కుటుంబ సమస్యల కారణంగా సావిత్రి ఈ నెల 12న రాత్రి గుర్తు తెలియని పురుగుల మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని దవా ఖానకు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారంమృతి చెంది నట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి అన్న అనిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

ఖలీల్‌వాడి, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంలోని డి-1, డి-6 సెక్షన్ పరి ధిలోని బోధన్‌రోడ్డులో ఉన్న అర్సపల్లి సబ్‌స్టేషన్‌లో మంగవారం విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏడీఈ చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సీజీఆర్ఎఫ్ చైర్మన్, మెంబర్లు హాజరవుతారని పేర్కొన్నారు. విద్యుత్ వినియో గదారులు తమ సమస్యలను తెలుపవచ్చని సూచించారు.

## దుబాయ్‌లో యువకుడి మృతి

ఎడపల్లి, ఆగస్టు 19: మండలంలోని కుర్నాపల్లి గ్రామానికి తేజేశ్ గౌడ్(24) దుబాయ్‌లో అనారోగ్యంతో మృతి చెందిన విషయం ఆదివారం వెలుగు చూసింది. మృతుడి తండ్రి బాలరాజు గౌడ్ తెలి పిన వివరాల ప్రకారం.. తేజేశ్ గౌడ్ మూడేండ్ల క్రితం బతుకు దెరువు కోసం దుబాయ్ వెళ్లాడు. కంపెనీలో జీతాలు సరిగా ఇవ్వ లేదు. కొన్ని రోజులుగా వేరేచోట పని చేస్తున్నాడు. ఇటీవల ఆరో గ్యంగానికి గురై రెండు రోజుల క్రితం మృతి చెందాడు. మృతదే హాన్ని గ్రామానికి తెచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

## చెరువు వద్ద మతిస్థిమితంలేని వ్యక్తి గుర్తింపు

శక్కర్‌నగర్, ఆగస్టు 19: బోధన్ పట్టణ శివారులోని బెల్లాల్ చెరువు అలుగు వద్ద నీటి ప్రవాహం పక్కనే నగ్నంగా కూర్చున్న ఓ వ్యక్తిని అటువైపు వెళ్లిన స్థానికులు గుర్తించారు. అక్కడి నుంచి బయ టకు రావాలంటూ స్థానికులు కోరినా వ్యక్తి నుంచి సమాధానం రాలేదు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బోధన్ పట్టణ సీఐ వీరయ్య సిబ్బందితో కలిసి చెరువు వద్దకు వెళ్లి స్థానికుల సహకారంతో వ్యక్తిని బయటికి తెచ్చారు. ఆవ్యక్తి బోధన్ పట్టణం లోని హనుమాన్ టేక్డీ ప్రాంతానికి చెందినట్లు వాడిగా గుర్తించి కుటుంబీకులకు అప్పగించారు. ఆయనకు మతిస్థిమితం సరిగా లేక చెరువులోకి వెళ్లినట్లు కుటుంబీకులు పోలీసులకు చెప్పారు.

## ఆలయానికి రూ. 26 వేల విరాళం

నవీపేట, ఆగస్టు 26: మండలంలోని నాళేశ్వర్ గ్రామంలో గోదా వరి నది ఒడ్డున స్వయంభుగా వెలసిన రాజరాజేశ్వరస్వామి ఆలయ మరమ్మతు పనులకు మాజీ సర్పంచ్ ద్యాగ సరిన్ రూ. 26,116 విరాళాన్ని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు. భక్తులకు మరిన్న సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశంతో ఆలయ అభి వృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వివేకానంద స్టడీహాల్ ప్రారంభం

మోర్తాడ్, ఆగస్టు19: కమ్మర్‌పల్లిలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం ఆధ్వర్యంలో వివేకానంద స్టడీహాల్‌ను ఎస్సై అనిల్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... స్టడీహాల్‌ను విద్యార్థులు వినియోగించుకుని భవిష్యత్తుకు బాటలు వేసుకోవా లని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, మండల అధ్యక్షుడు కిషన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంకెట రవి, ఈశ్వరయ్య, రమేశ్, ఆనంద్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో దంచికొట్టిన వాన

- జలమయమైన రోడ్లు
- ఇబ్బందుల్లో వాహనదారులు
- రైల్వే కమాన్ వద్ద నిలిచిన వరద
- వర్షపు నీటిలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సు ఆందోళన చెందిన ప్రయాణికులు..
- సురక్షితంగా బయటికి తీసుకొచ్చిన పోలీసులు

గౌతమినగర్‌లో జలమయమైన ఓ కాలనీ

కంఠేశ్వర్/ ఖలీల్‌వాడి, ఆగస్టు 19: జిల్లా కేంద్రంతోపాటు పలు మండలాల్లో సోమ వారం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. జిల్లా కేంద్రంలోని పలు ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. విజయ్ థియేటర్ వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కిందికి భారీగా వరద చేరడంతో ఓ ఆర్టీసీ బస్సు నిలి చిపోయింది. దీంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. మధ్యాహ్నం నుంచి కురిసిన వానకు నగరంలోని పలు ప్రాంతాలు జలమ యమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో ఇండ్ల లోకి వర్షపునీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నగరంలోని అర్సపల్లి, మాలపల్లి, ఖిల్లా, బోధన్ బస్టాండ్, ఖలీ ల్‌వాడి, దుబ్బ, వర్నిరోడ్ ప్రాంతాల్లోని మురికికాలువలు వర్షపు నీటితో నిండిపోయి రోడ్లపై ప్రవహించాయి.

**వరదనీటిలో ఆర్టీసీ బస్సు...ప్రయాణికులు సురక్షితం..**

కంఠేశ్వర్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వెళ్లే మార్గంలో ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు భారీగా చేరడంతో రాక పోక లకు తీవ్రఅంతరాయం ఏర్పడింది. ఆర్మూర్ వైపు నుంచి నిజా మాబాద్‌కు వస్తున్న ఆర్టీసీ బస్సు వరదలో చిక్కుకొని బ్రిడ్జి కింద మధ్యలోనే ఆగిపోయింది. దీంతో బస్సులో ఉన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు భయంతో కేకలు వేశారు. కొందరు ఈతకొట్టుకుంటూ బయటికి వెళ్లారు. విషయం తెలుసుకున్న నగర సీఐ నరహరి,ట్రాఫిక్ సీఐ వెంకట్ హుటాహుటిన అక్కడికి చేరుకొని తమ సిబ్బందితో సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ధైర్యం చెప్పి పట్టుకుని బయటికి తీసుకువచ్చారు. పోలీసులతోపాటు పలు వురు స్థానికులు సైతం ప్రయాణికులను బయటికి తీసుకువ చ్చేందుకు సహాయపడ్డారు. అగ్నిమాపక శాఖ సహాయక బృందం, కార్పొరేషన్ సిబ్బంది అక్కడికి చేరుకొని జేసీబీ సాయంతో బస్సును బయటికి తీశారు.

రైల్వే కమాన్ వద్ద వరదలో చిక్కుకున్న బస్సులో నుంచి ప్రయాణికులను సురక్షితంగా బయటికి తీసుకొస్తున్న పోలీసులు, స్థానికులు

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

నేడు, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగ రపాలక సంస్థ కమిషనర్ మకరంద్ సూచించారు. రైల్వే బ్రిడ్జి వద్ద వర్షపు నీటిలో ఆర్టీసీ బస్సు చిక్కుకున్న విష యాన్ని తెలుసుకున్న కమిషనర్.. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వరద బయటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.

నీటిలో కొట్టుకుపోతున్న వ్యక్తిని బయటికి తీసుకువస్తున్న యువకులు

ఖిల్లా రోడ్డులో ఇండ్ల మధ్యన నిలిచిన వర్షపు నీరు

రైల్వే కమాన్ వద్ద వరదలో చిక్కుకున్న బస్సును జేసీబీ సాయంలో బయటికి తీస్తున్న పోలీసులు

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

బాధితులతో మాట్లాడుతున్న రమేశ్‌బాబు

ఖలీల్‌వాడి, ఆగస్టు 19 : పేదల ఇండ్లను కూల్చిన వారిపై చర్య లు తీసుకో వాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని నాగారం భారతీనగర్ కాలనీ చెరువు శిఖం భూమిలో పేదలు ఇండ్లు నిర్మించుకున్నా రనే కారణంతో ఇటీవల వాటిని కూల్చివేయగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమే శ్‌బాబు, నగర నాయకులు సోమవారం పరిశీలించారు. బాధితులను పరా మర్శించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు మాట్లా డుతూ.. మేయర్ భర్త, ముఖ్యమైన నాయకుల అండతో నగరంలోని వివిధ శివారు కాలనీల్లో ప్రభుత్వ భూములను అక్రమంగా పట్టాలు చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారని ఆరోపించారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోకుండా పేదల నివాసాలను కూల్చివేయడం సరికాదన్నారు. ఇప్పటి కైనా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని అక్రమార్కులపై చర్యలు తీసుకో వాలని, పేదలకు ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ నగర నాయకులు సుజాత, కటారి రాములు, నర్సయ్య, కృష్ణ, కాలనీవాసులు హన్మాండ్లు, స్వామిగౌడ్, మునావర్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ రుణమాఫీ చేయాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

భీమ్‌గల్, ఆగస్టు 19: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం రూ.రెండు లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఆదివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులందరికీ రుణమాఫీ అయ్యిం దని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పట్టణంలోని బ్యాంకుల్లో 4734 మంది రైతులు సుమారు 43కోట్ల రూపాయల రుణం తీసుకోగా రూ.23కోట్లు మాత్రమే మాఫీ అయ్యిందని అన్నారు. మిగితా రైతుల రుణం ఎప్పుడు మాఫీ చేస్తారో చెప్పాలన్నారు. రుణమాఫీ చేసే వరకూ బీఆర్ఎస్ రైతుల పక్షాన పోరాడుతుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు నర్సయ్య, ప్రసాద్, పార్టీ నాయకులు సత్య గంగయ్య, రవి, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

## భారీ ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు చర్యలు

శక్కర్‌నగర్, ఆగష్టు 19: బోధన్ పట్టణ శివారులోని నర్సాపూర్ వద్ద శ్రీ సంజీవనీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద భారీ హనుమాన్ విగ్రహం ఏర్పాటుపై ఆలయ వ్యవస్థాపకుడు సురేశ్ ఆత్మారాం మహరాజ్, నాయ కులు, భక్తులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... బోధన్- నిజామాబాద రహదారి పక్కన పురాతన ఆంజనేయ స్వామి విగ్రహం చెట్టు కింద ఉండేదని, ఇక్కడ దాతల సహకారంతో ఆలయం నిర్మాణం చేపట్టామన్నారు. ప్రస్తుతం ఆలయ ఆవరణలో 108 అడుగుల ఆంజనేయస్వామి విగ్రహం ఏర్పాటు చేయాలని సంకల్పించామని అన్నారు. సమావేశానికి హాజరైన పలువురి అభిప్రాయాలను సేకరిం చారు. కార్యక్రమంలో నాయకులు సింగం బాగారెడ్డి, సుబ్బారావు, కేవీ సత్యం, రమణారెడ్డి, ఎం.ఎల్లయ్య యాదవ్, పి.రాజు, ఆకుల శ్రీనివాస్, నర్సింగ్‌రావు, ఎం.నటరాజ్ గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

## అక్రమార్కుల నుంచి డబ్బులు రికవరీ చేస్తాం

### డీఆర్డీవో సాయాగౌడ్

కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఆర్డీవో సాయాగౌడ్

రుద్రూర్, ఆగస్టు 19: ఉపాధి హామీ పథకంలో అవకతవ కలకు పాల్పడిన వారి నుంచి డబ్బులను రికవరీ చేస్తామని డీఆర్డీవో సాయాగౌడ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని సమీకృత భవనంలో సోమవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ, ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని బొప్పా పూర్, రాయకూర్ గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పను లకు సంబంధించిన నివేదికను డీఆర్పీలు చదివి వినిపిం చారు. ఈ రెండు గ్రామాల్లో పని ప్రదేశం ఒక చోట, కూలీలు పని చేసింది మరో చోటగా రాశారని తెలిపారు. కొంత మందికి జాబ్‌కా ర్డులతోపాటు పేమెంట్ కూడా అదనంగా ఇప్పించినట్లు గుర్తించినట్లు చెప్పారు. అనం తరం డీఆర్డీవో మాట్లాడుతూ.. రాయకూర్ గ్రామంలో జరిగిన అవకతవకల్లో పూర్తి నిర్లక్ష్యం కార్యదర్శిదే అని ఆగ్రహం వ్యక్తంచే శారు. ఉపాధి హామీ పనుల విషయంలో ప్రతి గ్రామంలో కార్యదర్శులే పూర్తి బాధ్యత వహిం చాలని స్పష్టం చేశారు. లేదంటే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. రాణంపల్లి, సులేమాన్ నగర్ గ్రామాల్లో జరిగిన అవ కతవకలపై కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో పాటు సంబం ధిత అధికారులను బాధ్యులను చేస్తూ రికవరీ చేస్తామని తెలి పారు. సమావేశంలో విజిలెన్స్ అధికారి నారాయణ, ఎంపీ డీవో సురేశ్‌బాబు, అధికారులు అశోక్, ఏపీవో మనోహర్, ఆడిట్ బృందం పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

## న్యాయవాదుల నిరసన

వినాయక్‌నగర్/బోధన్/ఆర్మూర్‌టౌన్, ఆగస్టు 19: న్యాయవాదులపై పోలీసుల భౌతిక దాడులు పెరిగా యంటూ జిల్లా కేంద్రంలో, బోధన్‌ప, ఆర్మూర్ పట్ట ణాల్లో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్య క్షుడు జగన్ మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో న్యాయవాదులు అత్యవసర సమావేశం నిర్వహించి మాట్లాడారు. కూకట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు సంతోష్‌ను అకార ణంగా తెల్లవారుజామున ఇంటి నుంచి తీసుకువెళ్లిన తీరు సభ్యసమాజానికి తలవంపు తెచ్చిందన్నారు. బోరుబండ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ జమాల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం న్యాయవాదులు విధులను బహిష్కరించి జిల్లా కోర్టు ఎదుట పోలీసులకు వ్యతిరే కంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు ఎం.రాజేందర్‌రెడ్డి, బార్ సభ్యులు పాల్గొన్నారు. బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది సీహెచ్‌వీ హన్మంత్‌రావుతో పాటు పలువురు మాట్లాడారు. న్యాయవాదులకే రక్షణ లేకుంటే సామాన్య ప్రజలకు ఏం న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో న్యాయవాదులు మారుతీరావు ఖన్నా, ఈశ్వర్, ఏజాజ్ అహ్మద్, కలీం, శ్రీనివాస్, న్యాయవా దులు ఉన్నారు. ఆర్మూర్‌లో ఆర్మూర్ బార్ అసోసియే షన్ అధ్యక్షుడు తెడ్డు నర్సయ్య మాట్లాడారు. కూకట్‌పల్లి బార్ అసోసియేషన్ సభ్యుడు సంతోష్‌పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిత్య దీపారాధన చేయాలి

నూనె పంపిణీ చేస్తున్న సురేశ్ ఆత్మారాం, నాయకులు

శక్కర్‌నగర్, ఆగస్టు 19: ప్రతి ఆలయంలో నిత్యం దీపారాధన చేయాలని నర్సాపూర్ శ్రీసంజీవనీ ఆంజనేయస్వామి ఆలయ వ్యవస్థాపకుడు, చిలు కూరు శివాలయ ప్రధాన అర్చకుడు సురేశ్ ఆత్మారాం మహరాజ్ అన్నారు. నర్సాపూర్ హను మాన్ మందిరం వద్ద పలు ఆలయాలు దీపారాధ నకు నూనె పంపిణీ చేశారు. రెండేండ్లుగా ప్రతి నెలా నూనె పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బోధన్ గ్రామాభి వృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి, నాయకులు కొండెంగల శ్రీనివాస్, కేవీ సత్యం, సుబ్బారావు, రమణా రెడ్డి ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగి వచ్చిన బినోలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని భవానితో పాటు ట్రైనీ ఉపాధ్యాయురాలు సరితను సోమవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు తన చాంబ ర్‌లో అభినందించారు. ఎచ్ఎం మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.
– నవీపేట, ఆగస్టు 19

## 'ప్రజావాణి'కి 20 వినతులు

వినతులు స్వీకరిస్తున్న అధికారులు

కంఠేశ్వర్, ఆగస్టు 19: ప్రజల సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన ప్రజావాణి కార్యక్రమం బోసిపోయింది. రాఖీ పండుగ నేపథ్యంలో తక్కువ సంఖ్యలో ఫిర్యాదు వచ్చాయి. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశమందిరంలో నిర్వ హించిన ప్రజావాణి కార్యక్రమానికి 20 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమ స్యలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌తో పాటు డీఆర్డీ సాయాగౌడ్, అద నపు ఎస్పీ బస్వారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండిం గ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

**అధికారులకు రాఖీలు కట్టిన మహిళా ఉద్యోగులు**

అదనపు కలెక్టర్ అంకిత్‌కు రాఖీ కడుతున్న చిన్నారులు

రక్షాబంధన్ పండు గను పురస్కరించు కొని కలెక్టరేట్‌లోని వివిధ శాఖల్లో పనిచే స్తున్న మహిళా ఉద్యోగులు సోమ వారం ఉన్నతాధి కారులకు రాఖీలు కట్టారు. బ్రహ్మకు మారీలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టరేట్‌కు వచ్చి అధికా రులకు రాఖీలు కట్టారు.

## బుద్దిరాజేశ్వర్ విగ్రహావిష్కరణకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న కుటుంబ సభ్యులు

బోధన్, ఆగస్టు 19: సాలూర మండల కేంద్రంలో సోమవారం తెలం గాణ ఉద్యమకారుడు, ప్రజానాయకుడు బుద్ది రాజేశ్వర్ విగ్రహ నిర్మాణా నికి భూమిపూజ చేశారు. బుద్దిరాజేశ్వర్ పెద్ద కుమార్తె సంధ్య, అల్లుడు పవన్ వర్మ కుటుంబ సభ్యులతో కలిసి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. విగ్రహం నెలకొల్పేందుకు సాలూరకు చెందిన అన్నదమ్ములు ఇల్తెపు బొర్ర గంగారాం, ఇల్తెపు పోశెట్టి స్థలాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుద్దిసావిత్రి, సీనియర్ నాయకులు గిర్దవర్ గంగారెడ్డి, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 22న 'చలో హైదరాబాద్'

బోధన్‌లో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

శక్కర్‌నగర్/డిచ్‌పల్లి, ఆగస్టు19: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేశ్ కోరారు. కార్యక్రమానికి చెందిన పోస్టర్లను బోధన్‌లో ఆవిష్కరించారు. డిచ్‌పల్లి మండల కేంద్రంలో ధర్నాకు సంబం ధించిన పోస్టర్లను సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్(ప్రజాపంథా) పార్టీ నాయ కుడు సాయాగౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంగా మల్లు, పద్మ, అమృత, రాజవ్వ, చంద్రయ్య, రాజు, లక్ష్మి పాల్గొన్నారు.

## రుణమాఫీ కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి

రెంజల్, ఆగస్టు 19 : రుణమాఫీ కాని రైతులు మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో దరఖాస్తు చేసుకోవాలని ఏవో లక్ష్మీ కాంత్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు ఆధార్ కార్డు తప్పుగా ఉన్న, రేషన్‌కార్డులేని కుటుంబ సభ్యుల నిర్ధారణ, పట్టా పాస్ పుస్తకంలేనివి, మంజూరైన రుణానికి వడ్డీ వ్యత్యాసం, 2023 డిసెంబర్ 9 నాటికి వడ్డీ ఎక్కువగా ఉన్నసమస్యలు పరిష్కరించుకునేందుకు రైతులు సంప్రదించాలని ఏవో కోరారు.

## వ్యక్తి అదృశ్యం

లాలు

నవీపేట,ఆగస్టు 19: మండలంలోని శివ తండాకు చెందిన లాలు (32) అదృశ్యమైనట్లు ఎస్సై వినయ్ సోమవారం తెలిపారు. ఈనెల 17న మద్యం మత్తులో భార్యతో గొడవ పడిన లాలు ఇంట్లో చెప్ప కుండా బయటికి వెళ్లాడు. తిరిగి రాలేదు. అతని భార్య బుజ్జి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## సంక్షిప్తంగా..

- **నూతన కార్యవర్గం -** భీమ్‌గల్, ఆగస్టు 19: పట్టణంలోని పద్మశాలీ సంఘం తర్ప-2 నూతన కార్యవర్గాన్ని రాఖీపూర్ణమి సందర్భంగా సోమ వారం మార్కండేయ మందిరంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముల్క మురళి, ఉపాధ్యక్షుడిగా గోవింద్, కార్యదర్శిగా పుండరికం, కోశాధికారిగా గంగా మహేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ముల్క గంగాధర్, మాణిక్యం, బాస శ్రీనివాస్, అంబల్ల గంగాధర్ తదితరలు పాల్గొన్నారు.
- **ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి-** నవీపేట, ఆగస్టు19: ద్విచక్ర వాహన దారులు హెల్మెట్, కారు నడిపేవారు సీటుబెల్టు ధరించాలని ఎస్సై విన య్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో వాహనదా రులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు.
- **రెంజల్ ఇన్‌చార్జి ఎంపీడీవోగా శ్రీనివాస్-** రెంజల్, ఆగస్టు 19: ఇన్‌చార్జి ఎంపీడీవోగా హెచ్.శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ జడ్పీ సీఈవో సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవోగా విధులు నిర్వ హిస్తున్న వెంకటేశ్‌జాదవ్ ఈనెల 18 నుంచి 27 వరకు కుమ్రంభీమ్ జిల్లా ఆసిఫాబాద్ మండలంలో ఆడిట్‌కు వెళ్లడంతో ఆయన స్థానంలో మండల పర్యవేక్షకుడికి ఇన్‌చార్జి ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325790-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ 4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## ఘనంగా రక్షాబంధన్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఆగస్టు19: జి